విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 9 ఏప్రిల్ 2024 8పేజీలు

---- నోడల్ అధికారులు ----

బాధ్యతగా విధులు నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – చిత్తూరు: నోడల్ ఆఫీసర్లు కు కేటాయించిన విధుల ను బాధ్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్షగిలి షన్మోహన్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు జిల్లా ఎస్పీ.వి.యన్. మణికంఠ ఛందోలు ,జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డి ఆర్ ఓ.బి.పుల్లయ్య తో కలిసి 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన వివిధ రకాల టిమ్స్ నోడల్ అధికారులు నిర్వహిస్తున్న విధుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ ఆఫీసర్లుకు కేటాయించిన విధులను నోడల్ అధికారు బాధ్యతగా విదులు నిర్వహించాలని సంబందితా నోడల్ అధికారులను ఆదేశించారు.ఈ నెల 18 న ఎన్నికల నోటిఫికేషన్ విధుల చేయడం జరుగుతుందని అప్పటి నుండి మరింత బాధ్యతతో విధులు నిర్వహింలన్నారు. నోడల్ ఆఫీసుర్లు నిర్వహించవలసిన బాధ్యతల పై ఏర్పాటు చేసిన నివేదికల రిజిస్టర్లు నిర్వహణకు సంబంధించి ఈ సందర్భంగా నోడల్ అధికారుల వారిగాసోషల్ మీడియా యూనిట్, కాంప్లెయింట్ రిడ్రసల్ సెల్ మరియు మానిటరింగ్ సెల్, 1950 కాల్ సెంటర్ యన్, జి,ఎస్ పి యూనిట్, ఎంసిసి మానిటరింగ్ యూనిట్, రిక్వెస్ట్ అండ్ పర్మిషన్ మేనేజ్మెంట్ యూనిట్, రిపోర్ట్స్ మేనేజ్మెంట్ యూనిట్, హ్యూమన్ రిసోర్సెస్/మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ యూనిట్, ఎలాక్టోరల్ రోల్స్ ఎపిక్ కార్డ్స్ మేనేజ్మెంట్ యూనిట్, పోలింగ్ స్టేషన్స్ మేనేజ్మెంట్ యూనిట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్ యూనిట్, బ్యాలట్ అండ్ పోస్టల్ బ్యాలట్ మేనేజ్మెంట్ యూనిట్, హెూమ్ ఓటింగ్ ఫర్ ఆబ్సెంటీ వోటర్స్, మెటీరీయల్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ యూనిట్, ట్రాన్స్ పోర్టేషన్ మేనేజ్మెంట్ యూనిట్, కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ యూనిట్, అబ్జర్వర్ యూనిట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్ యూనిట్, స్వీప్ మేనేజ్మెంట్ యూనిట్, లా అండ్ ఆర్డర్ మేనేజ్మెంట్ యూనిట్, ఈవిఎం మేనేజ్మెంట్ యూనిట్, నామినేషన్స్ మేనేజ్మెంట్ యూనిట్, పోల్ డే అరేంజ్మెంట్స్ యూనిట్, స్పెషల్ నీడ్స్ మేనేజ్మెంట్ టిమ్స్ రోజు వారీ నివేదికల రిజిస్టర్లు నిర్వహణకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి సమీక్షించారు.సంబంధించిన టీమ్ అధికారులు వారు ఇప్పటివరకు నిర్వహించి విధుల కు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారికి వివరించారు.సోషల్ మీడియాలో వివిధ దినపత్రికల్లో,1950 కాల్ సెంటర్ కు,యం సి సి.సి.విజిల్ యాప్ ద్వారా వచ్చిన వాటికి సంబంధించి పరిష్కారం చేయడం జరిగిందని సంబంధిత నోడల్ అధికారులు కలెక్టర్ వివరించారు.1266 పోలింగ్ లొకేషన్ పరిధిలోనిప్రతి పోలింగ్ కేంద్రం

2

చిగురువాడ భూ రాజకీయం...!

సర్పంచ్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రూరల్ మాజీ తహసీల్దార్లు వెంకటరమణ, టీవీ సుబ్రమణ్యం మెడకు లోకాయుక్త ఉచ్చు

సంయుక్తంగా ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ, టీడీపీ నేతలు

వచ్చే నెల 6వతేది లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించిన లోకాయుక్త - తలలు పట్టుకుంటున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం చిగురువాడలో భూ రాజకీయం వేడెక్కుతోంది.రూ.15కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు పార్టీలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ,టీడీపీ నేతలు ఏకం అయ్యారు.గతంలో ఉన్న రెవెన్యూ అధికారులతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకుడు,ప్రస్తుత గ్రామ సర్పంచ్ ముచ్చెలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ భూమిని బీనామీ పేర్లతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ముచ్చెలి మునిరామిరెడ్డి కుమారుడు,9వ వార్డు సభ్యులు ముచ్చెలి కిరణ్‌కుమా ర్‌రెడ్డి,టీడీపీ నేత శివకుమార్‌లు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు.ముచ్చెలి కిరణ్‌కుమార్‌రెడ్డి చిగురువాడ వైఎస్సార్‌సీపీ చిగురువాడ పంచాయతీ అధ్యక్షుడు ముచ్చెలి ధరణీ కుమార్‌రెడ్డి స్వయానా సోదరుడు కావడం గమనార్హం.పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 388/2 లో 3 ఎకరాల ప్రభుత్వ ఏడబ్ల్యాడీ భూమి ఉంది.ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.15 కోట్లకు

2

సాధారణ ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చర్యలు

– కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

హింసకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణకు చర్యలు

– జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్

విశాలాంధ్ర -తిరుపతి : సార్వత్రిక ఎన్నికలు 2024 ను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా కలదని,జిల్లాలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. సాధారణ ఎన్నికలు – 2024 షెడ్యూలు మార్చి 16న విడుదల చేసిన నేపథ్యంలో సోమవారం

2లో

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు...

– మాజీ మంత్రి అమర్నాథ్

8లో



భూ రాజకీయం...!

(మొదటి పేజీ తరువాయి) పైమాటే.విలువైన ఈ భూమిపై 2013 నుంచి ముచ్చెలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి కన్ను వేశారని,గతంలో పనిచేసిన తహసీల్దార్లు వెంకటరమణ,టీవీ సుబ్రమణ్యం సహకారంతో బినామీ పట్టాలు సృష్టించి విలువైన ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు కిరణ్‌కుమార్‌రెడ్డి,శివకుమార్‌లు లోకాయుక్త ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తే తాము అడ్డుకుని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని,రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేసినట్లు అందులో తెలిపారు.అయితే తాజాగా మరోసారి రెవెన్యూ అధికారుల అండతో ప్రభుత్వ భూమిని చదును చేశారని,బినామీ పట్టాలతో కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని,విలువైన ఈ భూమిని కాపాడాలని ఫిర్యాదులో కిరణ్‌కుమార్‌రెడ్డి,శివకుమార్‌లు కోరారు. **6వ తేది లోపు నివేదిక ఇవ్వండి:** చిగురు వాడ సర్పంచ్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి,గతంలో పనిచేసిన తహసీల్దార్లు వెంకటరమణ,టీవీ సుబ్రమణ్యంపై ముచ్చెలి కిరణ్‌కుమార్‌రెడ్డి, శివకుమార్‌ల చేసిన అభియోగాలపై మే 6వ తేది లోపు నివేదిక ఇవ్వాలని లోకాయుక్త జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది .ప్రజా ప్రతినిధులు, అధికారులపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని అందులో ఆదేశించారు.దీంతో చిగురువాడ వైఎస్‌ఆర్‌సీపీ నేతల్లో అలజడి మొదలైంది .ప్రతిపక్షంతో కలిసి సొంత పార్టీ నేతపై అభియోగాలు చేయడం,నేరుగా లోకాయు క్తకు ఫిర్యాదు చేయడం,కలెక్టర్‌ను నివేదిక అడగడంపై సర్వత్రా చర్చనీయశంగా మారింది.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) వద్ద వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబందితా నోడల్ అధికారి కలెక్టర్ కు వివరించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల పరిశీలకుల కు మరియు సెక్టోరియల్ అధికారులకు మరియు పోలింగ్ కేంద్రాల కు పోలింగ్ మెటీరియల్ మరియు సిబ్బందిని తీసుకెళ్లడానికి అవసరమైన వాహనాలు ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని రవాణా టీమ్ నోడల్ అధికారిని ఆదేశించారు.జిల్లా లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో వీడియో కవరేజ్,మరియు వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,బి ఎస్ యన్ యల్, జియో, ఎయిర్టెల్, నెట్ వర్క్ ఏయే పోలింగ్ కేంద్రాలకు ఏ నెట్ వర్క్ వస్తుందన్న వివరాలను నెట్ వర్క్ టవర్లు కు సంబంధించి విద్యుత్ అంతరాయం కలగ కుండా చూడాలని,వీడియో కవరేజ్ కు సంబంధించి ఏయే పోలింగ్ కేంద్రం లో వీడియో కవరేజ్, వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేసేది వంటి పూర్తి వివరాలను వీడియో కవరేజ్ చేసే వ్యక్తి పేరు ఫోన్ నెంబర్ సంబంధించి వివరాలను సంబందితా నియోజకవర్గాల రిటన్నింగ్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందని కమ్యూనికేషన్ టీమ్ నోడల్ ఆఫీసర్లు కలెక్టర్ కు వివరించారు. మీ టిమ్స్ సభ్యులు సహకారంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని ఏ రోజుకు సంబంధించిన నివేదిక రిపోర్ట్ ను అదే రోజు సంబందితా ఆర్ ఓ ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలని సంబందితా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా లోని వివిధ రకాల టిమ్స్ నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి) జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్ని కల అధికారి, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కలసి ఎన్నికల సన్నద్ధత, నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యాచరణ పై వివరాల ను వెల్లడించారు. అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక పోలింగ్ స్టేషన్ ను మోడల్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేయనున్నామని అందులో పోలింగ్ కేంద్రంలో ఉన్న అన్ని వసతులు ప్రతిబింబించేలా ఏర్పాటు ఉంటాయని, అలాగే యూత్ పోలింగ్ స్టేషన్లు 14,పింక్ బూత్ లు 7ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.సమస్యా త్మక (క్రిటికల్) పోలింగ్ స్టేషన్ల సంఖ్య : 671, వల్నరబుల్ పోలింగ్ కేం ద్రాలు 7 ఉన్నాయని తెలిపారు.50శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు,ఇతర పోలింగ్ అధికారులు సుమారు 10 వేల దాకా ఉంటారని తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్ల లలో విద్యుత్, ర్యాంప్, మంచి నీటి సౌకర్యం కల్పించడం జరుగుతోందని తెలిపారు.ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను కూడా సచివాలయ పరిధిలోని వాలంటీర్లను అప్పజెప్పడం లేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు చేసిన 18 మంది వాలంటీర్లను, ఒక రేషన్ డీలర్ ను, ప్రభుత్వ ఉద్యోగులు 5 మందిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో ఎఫ్ఐఆర్ నమోదు సీజర్ కేసులు 203 జరిగాయని అన్నారు. నగదు, లిక్కర్, ప్రిసియస్ మెటల్స్, ఫ్రీ బీస్ లు ఎప్పటికప్పుడు ఉల్లంఘనలు ఉంటే సీజ్ చేశారని, డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ ద్వారా సాధారణ పౌరులు, వ్యాపారులకు చెందిన నగదు తదితరాలను ఏప్రిల్ 7 నాటికి 15 లక్షలు పరిష్కరించడం జరిగిందనీ మిగిలినవి పురోగతిలో ఉన్నాయని, ప్రతి రోజూ ఈ కమిటీ 10 గంటలకు కలెక్టరేట్ నందు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ... జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికలను నిర్వహించడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పని చేస్తున్నాయని, జిల్లాలో 4 కంపెనీల కేంద్ర బలగాలు చేరుకున్నాయని, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు గ్రామాల్లో పల్లె నిద్ర చేస్తున్నారని,సమస్యాత్మక పోలింగ్ కేంద్ర పరిధిలోని మండలాలలో కవాతు నిర్వహించడం జరుగుతోందని, గతంలో ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని,వెపన్స్ అన్నింటిని స్వాధీన చేసుకోవడం జరిగిందని తెలిపారు.7 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని,15 అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

గెలుపే కాదు మెజార్టీ పెంపే మన లక్ష్యం కావాలి

...ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర- తిరుపతి : అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్ష నేతలను భయపెట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తోందని తెలుగుదేశం....బీజేపి బలపరుస్తున్న జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. ఓటమి భయంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొంత మంది అధికారులను అడ్డంపెట్టుకుని గెలవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. పెద్దకాపు వీధిలోని ఓ ప్రైవేట్ హోటల్ లో తెలుగుదేశం పార్టీకి చెందిన 10,11,26,27,32 వార్డుల క్లస్టర్ ఇన్చార్జీ పులుగోరు మురళీ అధ్యక్షతన ఐదు వార్డుల అధ్యక్ష కార్యదర్శులు, యూనిట్ ఇన్చార్జీలతోపాటు తెలుగుదేశం...బీజేపి జనసేన పార్టీల ముఖ్య నేతలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు తెలుగుదేశం...బీజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును పార్టీ నాయకులు, కార్యకర్తలకు పులుగోరు మురళీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పులుగోరు మురళీ అంటే రాయలసీమలో తెలియని వారు లేరని అన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు...నాయకులు కలిసికట్టుగా సాగితే తిరుపతి నియోజకవర్గంలో జనసేన, బీజేపి జెండాలు రెపరెపలాడటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పొత్తుల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ కంచుకోటైన తిరుపతిని జనసేనకు కేటాయించారని ఆయన తెలిపారు. కాబట్టి జనసేన ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనని,..పార్లమెంట్ అభ్యర్థిగా వరప్రసాద్ గారిని కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ప్రతిపక్షాలను బెదిరించుకోవాలని చూస్తోందని అయితే వారి బెదిరింపులకు భయపడే వాళ్ళు ఎవరూ లేరని ఆయన అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డిని చిత్తుగా ఓడించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే తిరుపతిని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఆరణి శ్రీవాసులు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, ఆర్సీ మునికృష్ణ, కంకణాల రజనీకాంత్ నాయుడు, బీజేపీ నుంచి పొనగంటి భాస్కర్ ,శేకర్, విజయ్, వెంకటేష్ లు, జనసేన తిరపతి పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణం 24వ వార్డ్ లోని ములసాలి వీధి, అంబేద్కర్ కాలనీ, ఏనుగుల కాలనీల నందు మమ్మ రంగా ప్రజలతో మమేకం అవుతూ ఎన్నికల ప్రచారం కొనసాగించిన ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు.ని యోజకవర్గ అభ్యర్థి లక్ష్మిసాయి ప్రియ ఆధ్వర్యంలో స్థానిక వార్డ్ ఇంచార్జీ జానపాటి బాలకృష్ణ సూచనలతో వైసీపీ పార్టీ చెందిన చిప్పల చిన్న కేశవ సమక్షంలో 20 కుటుంబాలు వారి అనుచరులు తెదేపా కండువా కప్పుకున్నారు

యువ రచయితలకు ఉగాది కవి సత్కారాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఉగాది పురస్కారాల సత్కారంలో యువ రచయితలకు ఘనసత్కారాలు ఉగాదికి ముందస్తుగా కవి, రచయిత, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి కి ఆదివారం తిరుపతిలోని యూత్ హాస్టల్ సమావేశ మందిరంలో తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనంలో కవిత పఠించినందుకు సంఘం అధ్యక్షులు సాకం నాగరాజ, గౌరవాధ్యక్షులు గార్లపాటి దామోదర నాయుడు శాలువాతో సత్కరించి పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మన్నవ గంగాధర ప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, శతావధాని ఆముదాల మురళి తదితరులు పాల్గొన్నారు. కనమన బేటి సంతోష్ కుమార్ కు నెల్లూరు ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం వారు ఘనంగా సత్కరించారు. ఉగాది కవి సమ్మేళనలు పాల్గొని ఉగాది పండుగ విశిష్టతను గురించి విపులంగా వివరించారు ఆయన ప్రజలను గుర్తించి నెల్లూరు ప్రాచిన విశిష్ట అధ్యయన కేంద్ర సంస్థలు చెందిన డైరెక్టర్ మాడబూసి కుమార్ మరియు సిబ్బంది సన్మానించి గౌరవ పుష్కరం అందజేశారు. వీరిద్దరూ ఒకే గ్రామానికి చెందినవారు యువకులు తెలుగు పాండిత్యం పై విశిష్ట సేవలు ప్రజలకు అందిస్తున్న జ్ఞానవం తులు. వీరు తెలుగుపై మక్కువ కలగడంతో సత్కారాలకి వారసులవుతున్నారు.

12 మంది వాలంటీర్ల రాజీనామా రాజీనామా



విశాలాంధ్ర - తడ : తడ మండల పరిధిలోని కొండూరు సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 12 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. కొండూరు సచివాలయ పరిధిలో 14 మంది వాలంటీర్లుగాను 12 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఏ వో మురళీకృష్ణ కి అందజేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిగా చేయడం, అలాగే సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య ను కూడా ఎమ్మెల్యేగా చేయడమే తమ ధ్యేయమని వారు అన్నారు. జగనన్న పేద ప్రజల కోసం అందించిన సంక్షేమ పథకాలను గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియ జేస్తామని వారు అన్నారు. జగనన్నకు తోడుగా నిలవాలని నిర్ణయించుకున్నామని అన్నారు.

కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి!

- ఇండియా కూటమి అభ్యర్థి మురళీమోహన్ యాదవ్!

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి మురళీమోహన్ యాదవ్ సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పుంగనూరులో ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి చెందని గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ వాళ్ళనే ప్రజలకు ఆరోగ్యశ్రీ గాని ఉచిత విద్యుత్తు గాని విద్యార్థులకు ఫీజు రింబర్స్మెంట్ గాని అందాయన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో అనేక పరిశ్రమలు రావడం జరిగిందని తద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు రాష్ట్రం బాగుపడాలన్న రాజధాని ఏర్పడాలన్న ప్రత్యేక హోదా రాష్ట్రానికి కావాలన్నా కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు ఉపాధి హామీ వలన అనేకమంది లబ్ది పొందుతున్నారంటే దాని కారణం కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు దేశంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వలన కాంగ్రెస్ పార్టీ ఉంచుకోవడం జరిగిందని దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి కచ్చితంగా రావడం జరుగుతుందన్నారు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు షర్మిల గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుం దన్నారు విద్యార్థి విభాగం నుండి అనేక పోరాటాలు చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నాకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఒక పేద బడుగు బలహీన వర్గాల కుటుంబం నుండి వచ్చిన నాకు ప్రజల అవకాశం కల్పిస్తే నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోని పుంగనూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మూరు గ్రామంలో జోరందుకున్న తెదేపా అభ్యర్థి నెలవల విజయశ్రీ ప్రచారం

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్- నాయుడుపేట పట్టణ పరిధిలో గల తుమ్మూరు గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ శ్రీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ముందుగా తుమ్మూరు గ్రామ దేవత గంగమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం నెలవల విజయశ్రీ గడపగడపకు తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ బాధ్యులు నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తుమ్మూరు గ్రామ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలో జరగడమే తప్ప, ఈ ఐదు సంవత్సరాల వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. ఈ ఎన్నికలలో నెలవల విజయశ్రీ ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్, నాయకులు పసల పెంచలయ్య, పసల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెంచలకోన నుండి ప్రచారం ప్రారంభించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి రాపూరు మండలం లో ఎలక్షన్ ప్రచారం ప్రారంభిస్తున్న సందర్భంగా పెంచలకోనలో వెలిసియున్న శ్రీ శ్రీ శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఇక్కడి నుండి ప్రచారం ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో రాపూర్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటగిరి వాసులతో వైస్సార్సీపీ సమావేశం

విశాలాంధ్ర - వెంకటగిరి : హైదరాబాద్ లో స్థిరపడిన వెంకటగిరి వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ మస్తాన్ యాదవ్ ఈ సమావేశంలో మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ రానున్న సార్వతిక ఎన్ని కలలో వెంకటగిరి ఎమెల్యే అభ్యర్థి అయినా శ్రీ నేదు రుమల్లి రాంకుమార్ రెడ్డి అత్యధిక మెజారి టీతో గెలిపించి వెంకటగిరి నియోజకవర్గంలో వైస్సార్సీపీ జెండా ఎగురా వేయాలి అని కోరారు. ఈ సమావేశంలో హైదరా బాద్ లో స్థిరపడిన వెంకటగిరి వాసులు,స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

ఆదరించిన జగనన్నకు అండగా ఉంటాం

యేకొల్లులో వాలీంటీరీలు రాజీనామ

బాలచంద్రారెడ్డి నాయకత్వంలో సంజీవన్నను గెలిపించుకొంటాం

యేకొల్లు పంచాయతీలో భారీ మెజారిటీ తథ్యం - 16 మంది వాలేంటరీలకు 16 మంది రాజీనామా

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని యేకొల్లు గ్రామ సచివాలయం వాలెంటరీలు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. పంచాయతీ పరిధిలో పని చేస్తున్న 16 మంది వాలెంటరీలు సోమవారం స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను స్థానిక యంపిడివో కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న తమకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో తగిన గౌరవం అందించడమే కాకుండా తమకు జీవన భృతి కూడా కల్పించాడని. నేను ఆయన పోరాటానికి సిద్ధం అవుతున్న తరుణంలో ఆయన వెంట నిలచి రుణం తీర్చుకుంటామని తెలిపారు. బాలచంద్రారెడ్డి నాయకత్వంలో సంజీవన్నను గెలిపించుకొంటాము స్థానిక నాయకులు దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ముచ్చటగా మూడోసారి కిలివేటి సంజీవయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకొంటామని నేటి నుండే ప్రతి ఇంటికి వెళ్లే ప్రణాళికలు సిద్ధం చేసుకొంటామని తెలిపారు. అదేవిధంగా స్థానిక నాయకులు మునస్వామి నాయుడు, అనిల్ కుమార్ లకు కూడా తోడుగా నిలచి యేకొల్లు పంచాయతీలో టీడీపీ పార్టీ ఊసే లేకుండా చేస్తామని శబధం చేశారు.

రాజీనామా చేసిన వాలంటీర్లకు అభినందనలు: సర్వజ్ఞ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో భవనంలో వెంకటగిరి మున్సిపాలిటీలోని రాజీనామా చేసిన వాలంటీర్లకు, వార్డు కౌన్సిలర్లకు, నాయకులకు సమావే శమును ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులగా పాల్గొన్నా... తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి.. గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి రాజా సర్వజ్ఞ కుమార యాచేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజీనామా చేసిన వాలంటీర్లకు అభినం దించారు. మన ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఈనెల 4వ తేదీ జరిగిన మనమంతా సిద్ధం బహిరంగ సభలో వాలంటీర్లు గురించి చెప్తూ మరల రాబోయేది మన ప్రభుత్వమే కాబట్టి నా మొదటి సంతకం వాలంటీర్లు గురించి ఉంటుందని చెప్పారు . అందువలన రాజీ నామా చేసిన వాలంటీర్లను ఎవరు భయపడవద్దని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో వాలంటీర్లకు జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా అండగా ఉన్నారో వెంకటగిరి నియోజకవర్గంలోని వాలంటీర్లకు నేను అండగా ఉంటానని తెలియజేశారు. అదేవిధంగా వెంకటగిరి మున్సిపాలిటీలోని వార్డు కౌన్సిలర్లకు,నాయకులకు ఎలక్షన్లు ఇంకా ఐదు వారాలు ఉన్నాయి కాబట్టి ఏ విధంగా ఇంటి ంటికి వెళ్లి ప్రచారం చేయాలో వారికి దిశ నిర్దేశాలు ఇచ్చినారు. అనంతరం సర్వజ్ఞ కుమార యాచేంద్ర మాట్లాడు తూ వాలంటరీ ఉద్యోగానికి రాజీనామా చేసిన వాలంటరీలకు అభినం దనలు తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ? గెలిపించుకోవడం నాయకులకు ఎంతో ఉందో వాలంటీర్లు కూడా అంతే ఉందని తెలియజేశారు. అందువలన నాయకులు, వాలంటీర్లు అందరు కలిసి కష్టపడి మన రామ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరినారు.

అభివృద్ధికే జై కొట్టిన పద్మవల్లిపురం గ్రామ ప్రజలు

టిడిపిని వీడిన 30 కుటుంబాలు.. వైఎస్ఆర్సీపీలో చేరిక - కండువాలు కప్పి స్వాగతించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డిమోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలం గంగిరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని పద్మవల్లి పురం గ్రామ ప్రజలు అభివృద్ధి పను లకు జై కొట్టారు. 90 శాతం ప్రజలు వైఎస్సార్సీపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరారు. పార్టీ కండువాలు కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని సాదరంగా స్వాగతించారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మా గ్రామం పద్మవల్లి పురంను అభివృద్ధికి కృషి చేశారని వైఎస్ఆర్సీపీలో చేరిన వారు అన్నారు. పద్మవల్లిపురం నుంచి రూ. 70 లక్షలతో పెమ్మిరెడ్డి ఇళ్ళ వరకు 1.5 కిలోమీటర్ల మేర తారు రోడ్డు, కల్వర్టు లు నిర్మించారని గుర్తు చేశారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, శుద్ధ నీరు కోసం రూ. 8 లక్షలతో వాటర్ ప్లాంట్ , రూ. 1 లక్షతో రచ్చ బండ నిర్మాణం చేశారని తెలియజేశారు. ఇవి కాకుండా సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట ఆర్థిక భరోసా కల్పిం చారని వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకృతి వైపరీత్యాల్లో, కరోనా సమయంలో దేవుడిలా ప్రజలకు అండగా నిలిచారు. ప్రజల కోసం పరితపించే ప్రభుత్వాలను, పాలకులను కోరుకుంటారని వెల్లడిం చారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటుతో సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అవుతారు.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తరహాలో సేవా గుణం కలిగిన వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తప్పక ఎమ్మెల్యే అవుతారని స్పష్టంచేశారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీ లో చేరిన వారిలో.. కువై ట్ సుబ్బయ్య, గంటాల రఘు, ఆంజనేయులు, దేవేంద్రయ్య, ఈశ్వర య్య, కిరణ్, వెంకటాద్రి, కోదండ, నాగరాజు, జానీ, వెంకటసు బ్బయ్య, విజ్ఞయ్య, భాను, వెంకట ముని, బాలకృష్ణయ్య, ఉదయ్ కుమార్, భూపాల్ యాదవ్, మురళి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ఏ వి బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ జి మునీంద్ర బాబు యాదవ్, సర్పంచ్ పీలం భారతి, యం లోకనాథం,లక్ష్మీపతి యాదవ్ యశ్వంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - తడ : వేసవిలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి వెళ్ళే ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ తడ మండల ప్రెసిడెంట్ తుమ్మకోపి తెలిపారు .సోమవారం తడ మండల తాసిల్దార్ కార్యాలయ సమీ పంలో జాతీయ రహదారి అనుకొని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల రహదారిపై వెళ్లే వాహనదారులు కూడా ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ చలివేంద్రం ప్రారంభోత్సవాన్ని తడ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు తడ తాసిల్దార్ కార్యాలయ ఆర్ఐ శ్రావణ్ కుమార్లు హాజరై ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కేంద్ర మైన ప్రదేశంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల కార్యాల యాలకు వచ్చే ప్రజలకు దాహం తీర్చుకోవడానికి ఎంత గానో దోహదం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషన ల్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ, సెక్రటరీ రాజేష్ ,మండల కన్వీనర్ పాల గోపీనాథ్ , డాక్టర్ మణి తదితరులు పాల్గొన్నారు

సూపర్ సిక్స్ పరకాల అమలు పరుస్తాం:టిడిపి

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా: వెంకటగిరి పట్టణంలోని 24వ వార్డులో తెలుగుదేశం అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియ, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శంఖారావం, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోని కరపత్రాలను పంపిణీ చేసి తెలుగుదేశం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. చేనేతల కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు లక్ష్మీ సాయిప్రియ. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే చేనేతల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. చేనేతలు వాడే ముడి సరుకులను లేకుండా అందుబాటులో తెస్తామని లక్ష్మీ సాయిప్రియ హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని అన్నా రు. ప్రతి ఒక్క సైకిల్ గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి నియోజక వర్గంలో టీడీపి అభ్యర్థి ఉన్న తన కుమార్తె కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రి యను గెలిపించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాలని సూచించారు.

సైకిల్ కు ఓటు.. అభివృద్ధికి చోటు...

జోరుగా ఊపు అందకుంటున్నా పందుకుంటున్న

ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలం రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్క ఓటరు సైకిల్ కు ఓటు వేయాలని సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం కోరారు కేంద్రంలో బిజెపి, జనసేన రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉంటే ప్రశాంతమైన అభివృద్ధి కార్యక్రమాలు సాగుతాయి అన్నారు సోమవారం పాలమంగళం నుంచి కోనేటి ఆదిమూలం జోరుగా ఎన్నికల ప్రచారంలో కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు స్థానికుడైన తనకు సమస్యలపై అవగాహన ఉందని, అదే కోనలో చంద్రబాబు నాయుడుకు మన రాష్ట్రంలో అభివృద్ధి ఎలా చేయాలి నిధుల సమీకరణబాగాతెలుసు నన్నారు.ని యోజకవర్గంలోని అభివృద్ధి నిధులు గత ప్రభుత్వ హయాంలో సగంలోనే ఆగిన పనులను పూర్తి చేస్తాను నేను లేకపోవడంతోనే సమస్యలు పరిష్కారం కాక ఎక్కడికి అక్కడ నిలిచిపోయిందని కోనేటి ఆదిమూలం ఆరోపించారు పాలమంగళంలో జోరుగా ఇంటింటా తిరిగి ఆయన సైకిల్ కు, కమలం పువ్వుకు మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు ప్రతి వీధిలోనూ టిడిపి నాయకుల ప్రచారానికి అడుగడు గునా మంగళహారతులు అందిస్తూ ఘన స్వాగతం లభించింది స్థానికుడు నేను... రాత్రింబవులు నిరం తరం అందుబా టులో ఉండే వ్యక్తిని నన్ను ఆదరిం చండి అంటూ ఆయన ప్రచారం సాగించా ఈ కార్యక్ర మంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ బోస్ భాస్కరన్ మాజీ ఎంపీపీ గోవిందస్వామి ఏపీ భక్తవత్సలం ఎంపీటీసీ మాజీ సుబ్రహ్మణ్యం శివకుమార్ కె ఎస్ రవి కిల్లర్ విజయ్ మాణిక్య రెడ్డి దానా పరుశురాం పురుషోత్తం దొరవేల్ రెడ్డి గాండ్ల గోవింద శెట్టి హరి వాసు తిరుమలయ్య శంకరయ్య లోకయ్య నాగయ్య మనీ మది మండల్ మల్లికార్జున్ మురళి అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో ఉగాది ఏర్పాట్లు



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మంగళవారం నిర్వహించనున్న క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను పురస్కరించుకుని ఏర్పాట్లు చేశారు. ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో చేసిన అలంకరణ భక్తులకు కనువిందు చేస్తోంది. ఉగాది పండుగ పురస్కరించుకుని ముక్కంటి భక్తులకు స్వాగతం పలుకుతూ ప్రధాన ద్వారాల వద్ద తోరణాలు ఏర్పాటు చేశారు. ధ్వజ స్తంభాల వద్ద పుష్పాలంకరణ చూడ ముచ్చటగా ఉంది. ఆలయం లోపల విద్యుత్ దీపాలంకరణ కూడా చేశారు. ఇక ఉగాది పండుగ రోజున భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏర్పాట్లను ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

కొత్తగా 15006 మంది ఓటర్లను నమోదుచేసాం

- సహాయ ఎన్నికల అధికారి,తహసిల్దార్ రామాంజనేయులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో ఈసారి 1506 మంది కొత్త ఓటర్లను నమోదు చేసినట్టు స్థానిక సహాయ ఎన్నికల అధికారి,సత్యవేడు తహసిల్దార్ రామాంజనే యులు పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రక్రియకు సంబంధించి స్థానిక రెవెన్యూ కార్యా లయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేతలతో ఆయన సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి రామాంజ నేయులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఫామ్ సిక్స్ 17272 దరఖాస్తులు అందాయ న్నారు. ఇందులో 1976 దరఖాస్తులను తిరస్కరించగా మిగిలిన 15006 దరఖాస్తుల ఆమోదించి కొత్త ఓటర్లుగా నమోదు చేయడం జరిగింది అన్నారు.ఇది గత సంవత్సరం ఏప్రిల్ 15 నుంచి 2024 ఏప్రిల్ 7 వరకు కాల పరిమితికి సంబంధించిందిగా ఆయన వివరించారు.అలాగే ఫామ్ 7కు సంబంధించిన తొలగింపు విషయంలో 10,265 దరఖాస్తులు అందగా 741 తిరస్కరించగా మిగిలిన 9406 మంది ఓటర్లను సహేతుక కారణాలవల్ల తొలగించా మన్నారు.అలాగే ఫామ్ 8 కి సంబంధించి ఒక చోట నుంచి ఇంకొక చోటకు బదిలీలలో 4664 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 4399 దరఖాస్తులను ఆమోదించి బదిలీ చేయగా మిగిలిన 209 మంది దరఖాస్తులను తిరస్కరించినట్టు ఆయన వివరించారు.ఈ నేపథ్యంలో నామినేషన్ల దాఖలు చేయడానికి ఏప్రిల్ 18వ తేదీ నోటిఫికేషన్ విడుదల చేస్తారన్నారు. అదే రోజు నుంచి ఏప్రిల్ 25 వరకు అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేసుకోవడానికి తుది గడువు అన్నారు. ఏప్రిల్ 26 నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29 ఉపసంహరణ, మే 13వ తేదీ పోలింగ్, జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు వరకు సమయం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డిటి రవిచంద్రబాబు,ఎలక్షన్స్ సీనియర్ అసిస్టెంట్ సురేష్,ఎంఈఓ రవి,రాజకీయ పక్షుల నేతలు కాంగ్రెస్ చిరంజీవి,టిడిపి దిలీప్,వైయస్ఆర్సీపీ దీన,సిపిఎం జనార్దన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కింగ్స్ స్కూల్‌ను సందర్శించిన స్విట్జర్లాండ్ ఉపాధ్యాయుల బృందం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని కింగ్స్ స్కూల్(ఇంగ్లీష్ మీడియం)ను స్విట్జర్లాండ్ ఉపాధ్యాయురాల బృందం సందర్శించారు.సోమవారం స్విట్జర్లాండ్ టీచర్స్ ఎలిజబత్,కిర్ స్టెన్ బృందం కింగ్ స్కూలు వద్దకు చేరుకోగానే స్కూల్ పిల్లలు,ఉపాధ్యాయుల బృందంతో కరెస్పాండెంట్ కేపీ శ్రీనివాస్ పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వాగతం పలికిన పిల్లలను పలకరిస్తూ స్విట్జర్లాండ్ టీచర్స్ బృందం తరగతి గదిలోకి ప్రవేశించింది.టీచర్స్ బృందం కిండర్ గార్డెన్ తరగతులను పరిశీలించి అక్కడ విద్య బోధన పద్ధతులను తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆన్లైన్ విద్యా బోధన విధానాన్ని స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ ప్రయోగాత్మకంగా ఆన్లైన్ ద్వారా వివరించారు. తదనంతరం మూడు,నాలుగు,ఐదు అన్ని తరగతుల గదిలోకి వెళ్లి పిల్లలు నేర్చుకున్న విద్యపై ఆరా తీశాడు.ముఖ్యంగా ఆంగ్ల పాఠ్యాంశానికి సంబంధించి స్విట్జర్లాండ్ టీచర్స్ బృందం పలు ప్రశ్నలను సంబంధించి పిల్లలనుంచి జవాబులను రాబట్టారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్సును ఆసక్తిగా తిలకించారు. అలాగే విద్యా బోధనకు సంబంధించి పలువురు విద్యార్థులు వారి నేర్చుకున్న అంశాలను ఆంగ్లంలో వివరించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్విట్జర్లాండ్ ఉపాధ్యాయురాలు కిర్ స్టెన్ మాట్లాడుతూ కింగ్స్ స్కూల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉందన్నారు.స్విట్జర్లాండ్ విద్యార్థులతో పోలిస్తే ఇక్కడ పిల్లలు అడిగిన ప్రశ్నలకు టక్కున జవాబులు ఇస్తున్నారు అన్నారు.అయితే స్విజర్లాండ్ స్కూల్లో ఒక గదికి 15 మంది పిల్లలు మాత్రమే ఉండగా ఇక్కడ అధిక సంఖ్యలో ఉన్నట్టు గుర్తించామన్నారు.దీంతోపాటు స్విట్జర్లాండ్లో అధిక శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నట్టు ఆమె చెప్పారు.అక్కడ పరీక్ష విధానానికి సంబంధించి కెమిస్ట్రీ పద్ధతిలో పరీక్షలు ఉంటుందే తప్ప ఫైనల్ పరీక్ష ఉండవన్నారు. కానీ ఉన్నత చదువులు కోసం వెళ్లే విద్యార్థులు ప్రతిసారి ప్రవేశ పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు.ముఖ్యంగా కింగ్స్ స్కూల్లో అధునాతన పద్ధతుల్లో ఆన్లైన్లో పిల్లలకు విద్యాబోధన చేయడం వారిలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు.పైగా ఆంగ్ల మాధ్యమానికి సంబంధించి కింగ్ స్కూల్లో మెరుగైన రీతిలో విద్యా ప్రమాణాలు ఉండడాన్ని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్విట్జర్లాండ్ టీచర్స్ బృందంతో పాటు తమిళనాడు మాదర్ పాకం చిల్డ్రన్ హెూమ్ అధినేత డాక్టర్ ఎడ్విన్ తదితరులు ఉన్నారు

రిషితారెడ్డి తగ్గేదే..లే...

ప్రచారంలో ఊపు విమర్శలకు వివాదాలకు దూరం
ప్రచారంలో నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సార్వత్రిక ఎన్నికల వేళ ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఈ సార్వత్రిక ఎన్నికల్లో తన భర్త కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపుకోసం ఆమె ఎంతో కఠినంగా శ్రమిస్తున్నారు. ఇంటింటికి తిరిగి తన భర్త గెలుపుకోసం అలుపెరుగకుండా ప్రజల్లో తిరుగుతున్నారు.. బొజ్జల కుటుంబంలో ఇంతకాలం ఇంటికే పరిమితమైన ఆమె తన మామ మరణాంతరం భర్త గెలుపు కోసం ప్రజల్లోకి వచ్చారు. గడిచిన ఏడాదిన్నరగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తన మామ హయాంలో చేసిన అభివృద్ధి గురించి చెబుతూ తన భర్తకు ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మండే ఎండను సైతం లెక్కచేయకుండా, పిల్లలను కుటుంబాన్ని పక్కన పెట్టి గ్రామగ్రామాన తిరుగుతున్నారు. ప్రచారంలో పార్టీలకు భిన్నంగా విమర్శలకు, వివాదాలకు దూరంగా ఉంటున్నారు. కేవలం గడిచిన 30 ఏళ్ల ముందు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తన మామ చేసిన అభివృద్ధి గురించి ప్రచారంలో చెబుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. తనభర్త శ్రీకాళహస్తి నియోజకవర్గం లో గెలిస్తే అవినీతికి దూరంగా అభివృద్ధికి కేంద్రంగా తండ్రికి తగ్గ తనయుడుగా శ్రీకాళహస్తిని మారుస్తాడంటూ చెబుతూ ముందుకు వెళుతోంది. ఎవరెన్ని విమర్శలు చేసినా వాటిని పట్టించుకోకుండా తన బాధ్యతను తాను నిర్వహించుకుంటూ ముందుకు వెళుతున్నారు. ప్రచారంలో కూడా నియోజకవర్గ ప్రజలు ఆమెకు హారతులతో స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల కుటుంబానికి రాజకీయంగా ఎంతో పేరు ఉంది. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తండ్రి 1967లో ఇండపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి రాజకీయాలతో సంబంధం ఏర్పడింది. ఆ తర్వాత ఆయన తనయుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 1989లో నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున విజయం సాధించాడు. ఆ తర్వాత ఆయన వెనుకడగే వేయలేదు. సుమారు 25 ఏళ్ల పాటు విజయం సాధిస్తూ వచ్చారు. పలుమార్లు మంత్రిగా సైతం పనిచేశారు. అయితే వయస్సు మీద పడటంతో 2019లో తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డిని రంగంలోకి దింపారు. ఎన్నికల్లో వైకాపా గాలి వీయడంతో ఆయన ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత తండ్రి మరణం సంభవించడం బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సోదరుడు బొజ్జల హరినాధరెడ్డి కూడా మృతిచెందడంతో ఆ కుటుంబంలో రాజకీయ పెద్దలు లేకుండా పోయారు. దీంతో కుటుంబసభ్యులే సుధీర్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారాలు నిర్వహిస్తున్నారు. తల్లి బొజ్జల బృందమ్మ కొన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నారు. అలాగే సుధీర్‌రెడ్డి సైతం నియోజకవర్గంలోని 4 మండలాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇన్నాళ్లే రాజకీయ జీవితంలో బొజ్జల కుటుంబం నుంచి మహిళలె వరూ బయటకు రాలేదు. కానీ ప్రస్తుతం ప్రజల్లోకి వచ్చి నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రచారంలో ఊపు బొజ్జల రిషితారెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి ఆమె కొన్నేళ్లుగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహి స్తున్నారు. ఆరు నెలలుగా ప్రచార జోరు పెంచారు. తొట్టంబేడు, శ్రీకాళహస్తి, రేణిగుంట, శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి ఇంటికి తిరిగారు. భర్త గెలుపు శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి అవస్య మంటూ చెబుతూ ముందుకు వెళుతున్నారు. ప్రచారంలో ఎక్కడా కూడా ఏ పార్టీ గురించి మాట్లాడకుండా విమర్శలు వివాదాలకు దూరంగా ఉంటున్నారు. అధికార పార్టీ విమర్శలు చేసినా దాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా తన మామ చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. తన మామ హయాంలో శ్రీకాళ హస్తి పట్టణంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులపై అవగాహన పెంచుకుని వాటి గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ఈమె ప్రచా రంతో అధికార పార్టీకి కూడా చాలా ఇబ్బంది ఏర్పడింది. ప్రజల్లో సైతం ఈమె ప్రచారానికి మంచి స్పందన వస్తోందని టీడీపీ నాయ కులు, కార్యకర్తలు చెబుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామాల్లో, పట్టణంలో తిరుగుతూ భర్త గెలుపుకోసం అలుపెరగ కుండా కృషి చేస్తున్నారు. కార్యకర్తలు సైతం ఆమె ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. ఎక్కడా వివాదాలు లేకుండా ఎలాంటి విమర్శలు లేకుండా ఆమె చేస్తున్న ప్రచారాన్ని చూసి బొజ్జల కుటుం బం అంటే అలా ఉంటుందని కార్యకర్తలు, నాయకులు చెప్పుకోవడం కనిపిస్తోంది. మొదటి నుంచి బొజ్జల కుటుంబం వివాదాలు, విమర్శలకు దూరంగా ఉండేది. ఇదే ఆ పార్టీలో వాళ్లు అన్నేళ్ల పాటు పరిపాలన నిలుపుకోవడానికి కారణమైంది. ప్రస్తుతం తన మామ లాగే ఎలాంటి విమర్శలకు తావు లేకుండా ఆమె ప్రచారంలో నియో జకవర్గ ప్రజలతో మమేకమై తన భర్త కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళుతున్నారు.

విద్యార్థి దశ నుంచే లక్ష్యం అవసరం

-మోటివేటర్ చెన్నూరు కృష్ణా రావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థి దశ నుంచే లక్ష్యం అవసరమని... మిమ్మల్ని మీరు విశ్వసించేలా చేసి... ఎటు వంటి ప్రలోభాలు, ఆవేశానికి లోనుకాకుంటే అనుకున్నవి సాధించవచ్చని హైదరాబాదుకు చెందిన మోటివేటిర్ చెన్నూరు కృష్ణా రావు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ లో సోమవారం 6 నుంచి 9వ తరగతి విద్యార్థులను ఉత్తేజపరచే కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సంద ర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ... జీవితంలో అనుకున్నవి సాధించి... మిగతా వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. నిన్ను గొప్ప వారిగా చేయాలనే తపన తల్లి దండ్రులకు, గురువుకు మాత్రమే ఉంటుందన్నారు. అన్నిటికీ ఓర్పు ముఖ్యమ న్నారు. ఓటమితో వచ్చే నిరాశలోనుంచి అవకాశాలు వెతకాలి అన్నారు. మీరు అభ్యసించే భాష ఏదైనా దానిపై పట్టు సాధిస్తేనే మీకు విజయానికి దారి సులభం అవుతు ందని ఆయన తెలిపారు. అనంతరం ఆయనను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కరస్పాండెంట్ జనార్దన్ రావు జె. పవార్, ప్రధా నోపాధ్యాయురాలువి.విశాల,ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని పలువురు నేతలు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో సోమవారం కోలా ఆనంద్ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ నేతల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ తో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ. బీజేపీ నేతలు మాట్లాడు తూ... రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. ఏపీలో అరాచక పాలన చేస్తున్న వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏపీ భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి రాష్ట్ర ప్రజలందరూ అండగా నిలవాలని వారు కోరారు. జగన్ కు మళ్లీ ఓటు వేస్తే రాష్ట్రం సర్వనాశనం అవడం ఖాయమన్నారు. అందుకే ప్రజలందరూ ఆలోచించి మంచి నిర్ణయం తీసుకో వాలని వారు కోరారు. ఇక శ్రీకాళహస్తిలో వైపీపీ అభ్యర్థి బియ్యపు మధుసూ దనరెడ్డి అరాచకాలు పెరిగి పోయాయని వారు ఆరోపించారు. ఇలాంటి వ్యక్తికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని... తిరుపతి ఎంపీగా వరప్రసాద్ ను గెలిపించడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు చంద్రప్ప, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, కండ్రిగ ఉమ, మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, చాగణం శైలజ, రంగినేని చెంచయ్య నాయుడు, మిన్నల్ రవి, వెంకటాచలం, కొన్నలి రమేష్, పేట బాలాజీ, ముని రత్నం, హరిబాబు, రవీంద్రనాథరెడ్డి, లక్కమనేని మధు, రవీంద్రబాబు, వినయ్, బీజేపీ మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

లక్షలాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా

విశాలాంధ్ర – చంద్రగిరి: ఇల్లు లేని నిరుపేదలకు మంజూరు చేయటానికి ప్రభుత్వ స్థలాలు లేక ఇబ్బందులు పడుతూ కాలనీ ఇల్లు మంజూరు చేసి ఇప్పటివరకు ఇంటి స్థలాలు చూపలేక సతమవుతమవుతున్న రెవెన్యూ యంత్రాంగానికి లక్షలాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా చేసిన సంఘటన మింగుడు పడటం లేదు. చంద్రగిరి లోని ఇందిరమ్మ కాలనీలో విలువైన లక్షలాది రూపాయలు విలువ చేసే స్థలాన్ని కొంతమంది దర్జాగా యంత్రాలతో చదును చేసి కబ్జా చేస్తున్నారు. ఓ ప్రముఖ టీవీ ఛానల్ లో రిపోర్టర్ గా పనిచేస్తున్న వ్యక్తి తన కుటుంబ సభ్యులచే ఈ దారుణానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. సదరు వ్యక్తి ఇందిరమ్మ కాలనీలో తనతోపాటు తన కుటుంబ సభ్యులందరికీ ఒక్కొక్కరికి ఒక ఇల్లు మంజూరు చేయించినట్టు సమాచారం. రామచంద్రాపురం మండలం లో ఓ అధికారి తహసీల్దారుగా పనిచేసి మృతి చెందగా 2021లో పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న తహసీల్దార్ కి తాయిలాలు ఇచ్చి ఇంటి పట్టాల నమోదు రిజిస్టర్ ను వీఆర్ఏ ద్వారా తెప్పించుకొని 2007వ సంవత్సరంలోనే అప్పటి తహసీల్దారు వారికి ఇంటి నివేశ స్థలాలు ఇచ్చినట్లు మృతి చెందిన తాసిల్దార్ సంతకాలు ఫోర్జరీ చేసి ఇంటి పట్టాలు పొందినట్లు సమాచారం. ఈ విషయంగా స్థానికులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఈ విషయంపై విచారణ చేయమని ఆర్డిఓ కు రెఫెర్ చేయగా ఆర్డీవో విచారణలో వాస్తవమేనని తేలడంతో అప్పట్లో పెద్ద దుమారమే చెలరేగింది. సదరు వ్యక్తి చింతామోహన్ తిరుపతి ఎంపీగా ఉన్న సందర్భంలో తన సామాజిక వర్గానికి చెందిన విలేకరులకు అందరికీ ఇంటి పట్టాలు ఇవ్వగా అందులోనూ తనకు తన కుటుంబ సభ్యులకు ఇంటి పట్టాలు పొంది వుండటం గమనార్హం. తానే కాకుండా తన కుటుంబ సభ్యులందరికీ ఇందిరమ్మ కాలనీలో ఇంటి పట్టాలు పొందినప్పటికీ మిగిలి ఉన్న గుట్ట ప్రాంతాన్ని చదును చేసి కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్న స్థలంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం అని తెలిసే విధంగా నోటీసు బోర్డు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలు విలువైన స్థలాన్ని కాపాడి పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వవలసిందిగా ఇప్పటికీ ఇంటి నివేస స్థలాలకు నోచుకోని పేదలు కోరుకుంటున్నారు.

ఇంటింటా ప్రచారం చేపట్టిన ఇండియా కూటమి

విశాలాంధ్ర– చిత్తూరు: చిత్తూరు ఇండియా కూటమి అభ్యర్థి టిక్కీ రాయల్ సోమవారం ఇంటింట ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సుందర వీధిలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా నగరంలోని 37వ డివిజన్లో ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్లు రాజీనామాలు

విశాలాంధ్ర– సోమల : సోమల మండలం లో 07 గ్రామ సచివాల యాలందు పనిచేయుచున్న గ్రామ వాలంటీర్లు 08-04-2024 తేదీన మొత్తము 50 మంది వాలంటీర్లు వారి వారి వ్యక్తిగత కారణాల దృష్ట్యా వారి యొక్క సచివాలయం నందు వారి యొక్క పంచాయతీ కార్యదర్శులకు సచివాలయాల వారిగా రాజీనామాలను సమర్పించారు. మొత్తం 50 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు అయా సచివాలయాల కార్యదర్శులు తెలిపారు .

డాక్టర్ థామస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి

విశాలాంధ్ర – కార్వేటినగరం : మండల పరిధిలోనే గాజంకి పంచాయతీ హెచ్‌డబ్ల్యూలో తెలుగు తమ్ముళ్లు సోమవారం ప్రచార రథంతో మీ ఇంటికి మీ తామస్ కార్యక్రమాన్ని పొద్దుటూరు రాజా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ఉంచిన సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి డాక్టర్ థామస్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వెంకటేష్, మురుగేష్, సుబ్బయ్య, మధు, మురళి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి కొనసాగుతున్న వలసలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర – తిరుపతి : పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆళ్వారు మురళీ నాయకత్వంలో రెండు వందల కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. జనసేన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మురళీకి పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. మురళీతో పాటు తిరుపతిలోని వివిధ వార్డుల నుంచి రెండు వందల కుటుంబాలు జనసేన పార్టీ కండువా కప్పుకున్నాయి. ఆళ్వారు మురళీ లాంటి నాయకులు జనసేనలోకి రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చెప్పారు. జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని ఆరణి శ్రీనివాసులు పార్టీ శ్రేణులను కోరారు. పవన్ కళ్యాణ్ ను సిద్ధాంతాలను చూసి తిరుపతి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శైలు, రవీంద్ర, గురవయ్య, మధు, రాజేంద్ర, కృష్ణ మూర్తి,బండ్ల లక్ష్మీపతి సరోజమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా తెలుగుదేశానికి విశేష స్పందన

విశాలాంధ్ర– పుంగనూరు: పుంగనూరు టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన మండల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి ఆధ్వర్యంలో నిరు పార్టీల నాయకులు కార్యకర్తలు సోమవారం రోజున మాగండపల్లి మేళం దొడ్డి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మరియు సూపర్ సిక్స్ పేరుతో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీ నాయకులు చైతన్య రాయల్ చిన్న మోహన్ నాయుడు రెడ్డప్ప యాదవ్ గంగాధర హరి నాయక్ షమీ పతి యాదవ్ ప్రసాద్ స్వామి నవీన్ యాదవ్ శ్రీనివాసులు వెంకటేష్ బాలాజీ హరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇరు పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారాలు

విశాలాంధ్ర – కార్వేటినగరం: జీడి నెల్లూరు నియోజకవర్గంలోని కార్వేటి నగరం మండలంలో అటు వైసిపి ఇటు టీడీపీ తరఫున ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీ పార్టీ తరఫున డిప్యూటీ సీఎం నారాయణస్వామి తన కుమార్తె కూపాల లక్ష్మికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. తాను నియోజకవర్గంలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అమలు చేశారని దీంతో ప్రజలంతా వైసిపి పార్టీకి ఫ్యాను గుర్తుకి ఓట్లు వేసి గెలిపించాలని ఓట్లను కోరారు. దీంతో కృపా లక్ష్మి గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా టిడిపి తరపున జీడి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ బి.ఎం థామస్ గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుందని దీంతో తప్పక ఓటర్లు టిడిపి వైపే మొగ్గు చూపు తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు దీనికి తోడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ పై తొలి సంతకంచేస్తానని చెప్పడం నిరుద్యోగుల్లో ఆశ పెరిగింది. నూతన ఓటర్లు, నిరుద్యోగ యువత టిడిపి వైపే ఉన్నారని, దీంతో తన గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఇంకో 40 రోజులు ఎవరు గెలుస్తారో ఎవరు ఓడుతా రోవేచి చూడాల్సిందే.

రామన్నను గెలిపించండి: వెందోటి కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర -బాలాయపల్లి : రాబోయే అసెంబ్లీ ఎన్నికలు లో వెంకటగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిస్తే అండగా ఉంటామని, అభివృద్ధి చేసి చూపిస్తామని మండలంలోని పిగిలాం కొత్తపాలెం, పాకపూడి గ్రామల లో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ప్రజలు నుండి భారీగా మద్దతు లభించింది. భారీ జనసందోహం మధ్య ఆయన గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా కార్యదర్శి కాటూరు తులసి రెడ్డి, గోపాల్ యాదవ్, రామ్మూర్తి యాదవ్, మల్లెల వెంకటేశ్వర్లునాయుడు మావిళ్లపల్లి మస్తాన్ నాయుడు, సొసైటీ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి, రంగనాథం,పల్లంటి రాంబాబు,వెందోటి హరి కృష్ణా రెడ్డిషేక్ హుసన్‌బెల్లంకొండ సిద్దయ్యకాటూరు ప్రసాద్ రెడ్డిదుర్గా ముని వెంకటేశ్వర్లు నాయుడు సముద్రాల శంకరయ్య నాయుడు సదే రామకృష్ణ రెడ్డిఉన్నం భాస్కర్ రెడ్డి, కాళ్ళిరెడ్డి రాజారెడ్డి, కడగుంట సర్పంచ్ అంకయ్య, గజ్జల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కోనేటి ఆదిమూలం తిరుగులేని గెలుపుకు నాంది

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: నారాయణ వనం రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి అధికారం దక్కించుకోవడానికి ఉమ్మడి కూటమి పార్టీలైన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు సోమవారం నారాయణవనం హరి ఫంక్షన్ హాల్లో ఉమ్మడి పార్టీ నేతల క్రియాశీలక సమావేశం జరిగింది అధికారం దక్కించుకోవడానికి వైసిపి చేసే కుట్రలను సమిష్టిగా అడ్డుకోవాలని పలువురు పిలుపునిచ్చారు ఉమ్మడి అభ్యర్థులు గెలుపుకు సహకరించే విధంగా ప్రచారం కొనసాగించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ బోస్ భాస్కరన్ మాజీ ఎంపీపీ గోవిందస్వామి ఏపీ భక్తవత్సలం జనసేన నాయకులు ప్రవీణ్ కుమార్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది, ప్రీ ప్రైమరీ, ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పట్టణంలోని జయరామారావు వీధిలో గల శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు ఉగాది, ప్రీ ప్రైమరీ, ప్రైమరీ గ్యాడ్యుయేషన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానికంగా ఉన్న తిరుమల హాస్పిటల్ డాక్టర్ కె.వెంకట శేషారెడ్డి, శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి విచ్చేసి, ప్రస్తుత సమాజంలో తెలుగు సాంప్రదాయాలు కనుమరుగు అవుతున్నాయని, విద్యార్థినులు, విద్యార్థులు తెలుగు నూతన సంవత్సరమును గురించి గొప్పగా తెలుసుకోవాలని విన్నవించారు. అదే విధంగా యుకెజి నుండి 1వ తరగతికి వెళు తున్న విద్యార్థులకు, 5వ తరగతి నుండి హైస్కూల్‌కు ప్రమోట్ అవుతున్న విద్యార్థులకు గ్యాడ్యుయేషన్ డే గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజిఎం జి.సురేష్ పాల్గొని పిల్లలకు నేటి సమాజంలో చదువుకు ఎక్కువగా ప్రాముఖ్యతను ఇవ్వాలని పిల్లలకు వివరించారు. ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాలను గౌరవించాలని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి.సుధాకర్, డీన్ వెంకటేశులు, ఏఓ శివ కృష్ణరాజు, ప్రైమరీ ఇన్‌ఛార్జి మాధవిలత, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి గౌరీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు పాల్గొని పిల్లలకు బహుమతులు అందజేశారు.

శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేస్తాం

-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 9, 10, 12వ వార్డుల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో పడుతున్న కష్టాలను ప్రజలు ఆయనకు వివరించారు. శ్రీకాళహస్తిలో రౌడీయిజం పెరిగి పోవడంతో స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే శ్రీకాళహస్తిలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే విధంగా చేస్తామన్నారు. గోపాలన్న పాలనలా శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పాలన ఉంటుందన్నారు. అందుకే ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. ఇక టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జి మిస్సల్ రవి, కాసరం రమేష్, కరీం, సుప్రజ, సీఎస్ మస్తాన్, మునీంద్ర, ఫక్రుద్దీన్, ఊహ, వివేక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కిష్టయ్యకు నివాళులర్పించిన కురుగొండ

విశాలాంధ్ర -వెంకటగిరి: వెలమపాలెం నందు తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ నాయకులు మునల కిష్టయ్య స్వర్గస్తులైనందున అతని పార్థివదేహానికి కురుగొండ్ల రామకృష్ణ నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పులుకొల్లు రాజేశ్వరావు, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పునుగోటి విశ్వనాథం, నాయకులు కాపా శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పునుగోటి శివకుమార్, నాయి బ్రాహ్మణ నాయకులు వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకనే వైసీపీ విమర్శలు: జిల్లా టిడిపి నేతలు

విశాలాంధ్ర –చిత్తూరు: సంక్షేమానికి పెట్టింది పేరు తెలుగుదేశం పార్టీ నేనని, సంపద సృష్టించడం అభివృద్ధి సాధించడం తెలుగుదేశం పార్టీ కె సాధ్యమవుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్ ,చిత్తూర్ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ల ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు లు చెప్పారు. సోమవారం సాయంత్రం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన సూపర్ సెక్స్ పథకాలను అమలుపరచలేదని వైసిపి చేస్తున్న ఆరోపణలు అర్థం లేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రం ఆర్థిక సంక్షేమంలో ఉన్న అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సైతం చేపట్టిన సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పరంగా ఎక్కడ ఒక ఇటుక రాయి కూడా వేయలేని దుస్థితి నెలకొందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 72 శాతం పోలవరం పనులు పూర్తికాగా ఈ ఐదేళ్లలో వైసీ ప్రభుత్వం మిగిలిన 28 పనులు కూడా చేయలేకపోయింది అని ఆరోపించారు. ఆదాయ వనరులను పెంచుకోవడంలో చంద్రబాబు నాయుడు సమర్థుడని తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉండడంతో పెన్షన్లను కూడా సక్రమంగా ఇవ్వలేక వైసిపి కాలయాపన చేస్తూ టిడిపి పై అపవాదులు వేస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీకి వస్తున్న జన ఆదరణ చూసి వైసిపి నేతలు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలిగే శక్తి ఒక తెలుగుదేశం పార్టీకి ఉందని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్నికల్లో అరాచక పాలనకు స్వస్తి చెప్పి అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలు మక్కువ చూపాలన్నారు . ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు సురేంద్ర కుమార్ కోదండ యాదవ్ సప్తగిరి ప్రసాద్ మోహన్ రాజ్ సునీల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర–పుత్తూరు టౌన్ :పుత్తూరు కార్మికుల న్యూస్ ఏప్రిల్ 8 నగరి నియోజకవర్గం పుత్తూరులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నగరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి వ్యతిరేక విధానాలు స్వస్తి చెప్పాలన్న రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన పోవాలన్న కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మండల ప్రెసిడెంట్ లోహిత రాజు గోపి రాయల్ భాగ్యరాజ్ సుధాకర్ అంబేద్కర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ యాదవ్‌ను కలసిన మాజీ మంత్రి

విశాలాంధ్ర – పలమనేరు :ప్రముఖ వ్యాపారవేత్త గణేష్ యాదవ్ ను మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సోమవారం సాయంత్రం స్థానిక టిడిపి నేతలతో కలిసి వారి స్వగృహానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా గణేష్ యాదవ్ ఆయనకు ఘన స్వాగతం తెలియజేసి సన్మానించారు. రానున్న ఎన్నికలలో తనకు మద్దతు తెలపాలని సందర్భంగా ఆయన కోరారు. తన అనుచరులతో సంప్రదించి త్వరలో సానుకూల నిర్ణయాన్ని చెబుతానని ఈ సందర్భంగా గణేష్ యాదవ్ ఆయనకు తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కొంతసేపు వారి మధ్య చర్చ సాగింది.

పార్టీకి సేవలందించిన వారిని విస్మరించడం శోచనీయం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : టికెట్ల కేటాయించడంలో హైకమాండ్ పార్టీకి సేవలందించిన వారిని విస్మరించి బయట వారికి, పార్టీకి ఎటువంటి సంబంధం లేని వారికి సీటు కేటాయించడం శోచనీయమని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బత్తైయ్య నాయుడు కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ టికెట్ల కేటాయించడంతో హైకమాండ్ పార్టీకి సేవలందించిన వారిని విస్మరించి బయట వారికి, పార్టీకి ఎటువంటి సంబంధం లేని వారికి సీటు కేటాయించడం చాలా శోచనీయమని, దీనిని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు బివి శేఖర్, బీసీ సెల్ నాయకుడు ఎం వెంకట ముని, గో పి ఎస్సీ సెల్ నాయకులు ఈర్ల గోపి, ఓసి సెల్ నాయకుడు శెట్టిపల్లి శివ, డిస్టిక్ జనరల్ సెక్రటరీ నాగూరయ్య, మండల నాయకుడు వీర రాఘవరెడ్డి, ఏర్పేడు మండల నాయకుడు వడివేలు, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు తమిళనాడు మద్యం బాటిల్లు పట్టివేత

విశాలాంధ్ర – తడ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీవిపాలెం ఉమ్మడి తనిఖీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ హౌస్ చెక్ పోస్ట్ నందు వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న రెండు మద్యం బాటిల్లను పోలీసులు పట్టుకున్నారు .

హెచ్చరిక బోర్డు పెట్టిన రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర– పెళ్లకూరు: మండలంలోని తాళ్ళాయిపాడు గ్రామం నందు సర్వే నంబర్ 68-1. లో1 ఎకరా 65 సెంట్లు భూమికి కన్వర్షన్ మాత్రమే పొంది ఎలాంటి అనుమతులు లేకుండా నదీ పరివాహక ప్రాంతం, ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని 2 ఎకరాల 50 సెంట్లు భూమిలో అక్రమ లేఅవుట్ నిర్మాణం జరిగిందని, గ్రామ పంచాయతీకి ఇవ్వవలసిన 10% ల్యాండ్ ని ఇవ్వకుండా రియాల్టర్స్ ఒక్కో అంకణం 1లక్ష 30 వేలు నుండి 1,50,000 రూపాయలతో అమ్ముకొని గ్రామానికి నష్టం కలుగ చేస్తున్నారని స్థానికులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు తెలియజేయడంతో సోమవారం సాయంకాలం రెవిన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి సర్వే నంబర్ 74-3 లో0.11 సెంట్లు, 74-22 లో0.05 సెంట్లు, 74-21 లో0.03 సెంట్లు మొత్తం 19 సెంట్లు సీలింగ్ ల్యాండ్ (ప్రభుత్వ భూమి) ఆక్రమించి రోడ్డు నిర్మాణం చేసి ఉన్నారని పై తెలిపిన సర్వే నంబర్లు ఆక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని, అతిక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు ఉంటాయని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ బాయ్, వీఆర్వో కళ్యాణి తెలియజేశారు, వీరి వెంట శ్రీనివాసులు తలారి పుట్టమ్మ ఉన్నారు.

పార్టీలో సీనియర్‌లకు ప్రాధాన్యత లేదు

వైకాపా కండువా కప్పుకున్న మాజీ సర్పంచ్ లు

విశాలాంధ్ర– వెదురుకుప్పం: టిడిపిలో సీనియర్ లకు ప్రాధాన్యత లేదు అని మాజీ సర్పంచ్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రం లో విలేకరులతో వెదురుకుప్పం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో చాలా కాలంగా టిడిపి లో వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో గత వారం క్రితం జిడినెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్‌ని పుత్తూరులోని ఆయన నివాసంలో తమ అనుచరులతో కలిసి చర్చించామన్నారు. అనంతరం మారేపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి టిడిపిలో పనిచేసామని అన్నారు.అయితే తగిన ప్రాధాన్యత లేకపోవడంతో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తో కలిసి పనిచేయాలని ఆయన ఆధ్వర్యంలో పార్టీలో చేరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం, గంగుడుపల్లి పంచాయితీ, శ్రీనివాసమంగాపురం నుంచి 50 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే మాయలో పడి పులివర్తి నానిని గత ఎన్నికల్లో గెలిపించుకోలేకపోవడం మన దురదృష్టమని పార్టీలో చేరిన వారన్నారు. ఐక్యమత్యంతో పులివర్తి నానిని గెలిపించుకుంటేనే చంద్రగిరి దశ దిశ మారుతుందని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న వారి కష్టసుఖాల్లో అండగా ఉంటానని పులివర్తి నాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత గూటికి వైసీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర – కుప్పం : మమ్మల్ని మభ్య పెట్టి , భయభ్రాంతులకు గురిచేసి తెదేపా పార్టీ నేతలు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పారని, మాకు ఇష్టం లేక పోయినా సరే కండువాలు వేసి మేము వారి పార్టీలో చేరినట్టు ప్రకటించుకొన్నారు అని, ఎమ్మెల్సీ భరత్ కోసం ఎప్పుడూ వైసీపీలో ఉంటామని జగన్ మోహన్ రెడ్డి పాలన బావుందని అందుకే మేము వైసీపీకి పనిచే స్తామని సాలచింతనపల్లి వైసీపీ కార్యకర్తలు శీనప్ప, బెంగళూరప్ప, సతీష్, సుబ్రమన్యం, అమర్ లు ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశం లో అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నేతలు రామమూర్తి, కృష్ణమూర్తి అన్నారు.

సంజీవయ్యకు మద్దతు తెలిపిన డాక్టర్ నూరి పర్వీన్

విశాలాంధ్ర – నాయుడుపేట : నాయుడుపేట పట్టణంనందు సోమవారం స్థానిక శాసనసభ్యులు సంజీవయ్య నివాసం వద్దకు సోమవారం పదిరూపాయల డాక్టర్ నూరి పర్వీన్ విచ్చేశారు. పదిరూపాయలు డాక్టర్ గా రాష్ట్రవ్యాప్తంగా విశేష పేరు ప్రఖ్యాతలు కలిగిన డాక్టర్ నూరి పర్వీన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా తన పర్యటన చేస్తున్న విషయం తెలిసిందే.సంజీవయ్యకు మద్దతుగా ఆమె మాట్లాడుతూ, మతతత్వ బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబును చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

వైయస్సార్ సిపిని ఆదరించండి: విజయానంద రెడ్డి

విశాలాంధ్ర – గుడిపాల : ఈ రోజు చిత్తూరు అసెంబ్లీ గుడిపాల మండలంలోని మరకాలకుప్పం పంచాయతీలో పర్యటించిన చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం సి విజయనంద రెడ్డి, పేదల ఆర్థికాభివృద్ధి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, అదేవిధంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ది దారుల కాతాకు చేరవేసిన ఘనత జగనన్నదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ జడ్పిటిసి రమ్య , సింగల్ విండో చైర్మన్ శ్రీధర్ రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ సాయి మరియు గుడిపాల మండల ముఖ్య నాయకులు రజినీకాంత్, మధుసూదన్ రాయల్, మధుసూదన్ రెడ్డి వెంకటేష్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, శింబు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శివశంకర్

విశాలాంధ్ర – పలమనేరు : పవిత్ర రంజాన్ మాస సందర్భంగా పలమనేరు మున్సిపాలిటీ కి సంబంధించిన ముస్లిం మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన "ఇఫ్తార్ విందు"లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శివశంకర్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో బాబు అధికారం చేపట్టాలి

మహాకూటమి సమన్వయ సమావేశంలో వక్తలు

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు సమీపంలోని ముత్తువారి అమ్మన్ కల్యాణ మండపంలో సోమవారం మండల, పట్టణ స్థాయి మహా కూటమి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వరప్ర సాద్, సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే మోదీ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ప్రధాని, ముఖ్యమంత్రులు కావాలన్నారు. మండల, పట్టణ స్థాయి టీడీపీ, బీజేపీ, జన సేన పార్టీ నాయకులతో కల్యాణ మండపం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలను వంచన చేసిన వైసీపీ ప్రభుత్వం:కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియ

విశాలాంధ్ర వెంకటగిరి: వెంకటగిరి పార్టీ కార్యాలయంలో టీడీపీ – జనసేన – బీజేపీ ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియలివైసిపి సైకో ప్రభుత్వం నిరుద్యోగ యువతకి జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిందివిద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై భారం మోపిందన్నారు. ఈ 5 సంవత్సరాలు మోసం చేసి ఇప్పుడు మళ్ళీ ఓట్లు వేసి గెలిపించాలని సభలు నిర్వహిస్తున్నాడుప్రజలు మళ్ళీ మోసపోవద్దు అని కోరుకుంటున్నానుఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన,బిజెపి ముఖ్య నాయకులు, మండల అధ్యక్షుళ్ళు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, మండల ప్రధాన కార్యదర్శిలు, నియోజకవర్గ నాయకులు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు స్ఫూర్తిదాయకమైన రచనలు చేయండి-డిఈఓ

విశాలాంధ్ర -తిరుపతి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతకు అక్షర రూపం ఇస్తున్న బాలల నేస్తం ఈ మాస పత్రిక ఏప్రిల్ ఉగాది సంచికను తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ సోమవారం తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ పిల్లలకు స్ఫూర్తిదాయకమైన రచనలు, పఠనాసక్తిని పెంచే కథలు అందించాలని, నెల నెలా పిల్లలచే కథలు రాయించేలా ప్రోత్సహించడం, పత్రికను తీర్చిదిద్దడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి వంశీ రాజు, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, ఉపాధ్యాయులు రంగయ్య, రవీంద్రుడు, సురేష్ బాబు, ఏడుకొండలు, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావును పరామర్శించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పనుపాకం పంచాయతి గడ్డంవారిపల్లెకు చెందిన దోమ్మలపాటి నాగేశ్వరరావు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు తుడా చైర్మన్ చంద్రగిరి వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సోమవారం గడ్డంవారిపల్లెలోని దొమ్మలపాటి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావుకు అధైర్య పడకు మేము ఉన్నామని ధైర్యం చెప్పాడు. తిరుపతిలో ఏ హాస్పిటల్లోనైనా మీరు వైద్యం చేసుకోవాలంటే చెప్పండి తాము సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. తన అన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని అన్నను ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. గ్రామ ప్రజలకు అండగా మేము ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తో పాటు వైస్ ఎంపీపీ వెంకటరత్నం పానేటి చెంగల్రాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

26 మంది వాలంటీర్ల రాజీనామా

జగన్ను గెలిపించుకోవడమే మా లక్ష్యం

ప్రజల సంక్షేమమే తన సంక్షేమం అంటున్న జగన్

విశాలాంధ్ర - రేణిగుంట : ప్రజల సంక్షేమమే తన సంక్షేమంగా భావించి ప్రజలకు మంచి చేస్తున్న జగన్ ను గెలిపించుకోవడమే తమ లక్ష్యం అంటున్న వాలంటీర్లు.రేణిగుంట మండలం గాజుల మద్యం పంచాయతీలో 26 మంది వాలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేసి రాజీనామా లేఖలను పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబుకు అందించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ సచివాలయం వెలుపలకు వచ్చారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వాలంటీర్లపై టీడీపీ, జనసేనా చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే వాలంటీర్లుగా ఉన్నామని అలాంటి మాపై రాజకీయ ఉద్దేశంతో టిడిపి వాళ్ళు ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేయడం బాధించిందని తెలిపారు. చివరికి నెల నెల అవ్వ తాతలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని అది ఓర్వలేక వాలంటీర్లు పెన్షన్లు ఇవ్వకూడదని అడ్డుకున్నారని ఆవేదన చెందారు. సచివాలయానికి వెళ్లి పెన్షన్లు తెచ్చుకునే క్రమంలో వడదెబ్బ తగిలి అవ్వ తాతలు రాష్ట్రంలో 25 మంది మృతి చెందడంతో మనసు చలించిందని అందుకే ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నామని అన్నారు. నేటి నుంచి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

సర్వం దోచి మకాం మార్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి : పులివర్తినాని ఆగ్రహం

విశాలాంధ్ర - చంద్రగిరి: రెండు పర్యాయాలు ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి గెలిచాం ఈసారి ఓటర్లలో చైతన్యం వచ్చిందని భావించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి చంద్రగిరిని వదిలి ఒంగోలుకు మకాం మార్చారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విమర్శించారు. సోమవారం చంద్రగిరిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి సమన్వయ కమిటీ ఆత్మీయ సమావేశం పులివర్తి నాని ఆధ్వర్యంలో జరిగింది. చిన్నగొట్టిగల్లు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంగావాండ్ల పల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ క్రిష్ణారెడ్డి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ మన నియోజకవర్గాన్ని దోపిడీ దారులు పాలిస్తున్నారు. 10 ఏళ్ల పాలనలో చంద్రగిరి 20 ఏళ్లు వెనక్కి పోయింది. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. యువ తరాలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి, ఆదాయం రావడం లేదు, ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్డీయేతో పొత్తు అని పులివర్తి నాని అన్నారు. జనసేన, బిజెపి నాయకులు విలువైన సందేశాలను అందించారు. ఈ కూటమి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పులివర్తి నాని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చెందింది కేవలం ఒక్క ఎమ్మెల్యే కుటుంబ మాత్రమేనని స్పష్టం చేశారు. సహజ సంపదను దోచి, మఠం భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి రూ 5వేల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అవినీతి పై శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో సత్యప్రమాణానికి టీడిపి సీనియర్ నేత కుమార రాజారెడ్డి పిలుపు నిస్తే ఎమ్మెల్యే మొఖం చాటేశారన్నారు. గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ. 4 వేల పింఛను, రాజధాని అమరావతి నిర్మాణం, అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో గంజాయి, జె బ్రాండ్ మద్యాన్ని నిషేధానికి టీడీపీ కట్టుబడి ఉందని పులివర్తి నాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవిలాలలో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి అవిలాల పంచాయతీలో అపూర్వ ఆదరణ లభించింది. సోమవారం ఎన్ని కల ప్రచారంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మికి ఘన స్వాగతం లభించింది. 25 ఏళ్ల వయస్సులో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జగనన్న అవకాశం ఇచ్చారని, మీరు కూడా ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెలో జరిగిన అభివృద్ధి పనులను యదావిధిగా కొనసాగించేందుకు మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేని చేయాలని కోరారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మోహిత్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి గడపలో ఎన్నికల ప్రచార కర పత్రాలను అందించిన చెవిరెడ్డి లక్ష్మి తన బిడ్డను ఆదరించాలన్నారు. గుమ్మం ముందుకు వచ్చిన ఆమెకు హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికిన మహిళలు తప్పకుండా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు చట్ట సభల్లో అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముదిరాజ్ లకు చట్ట సభల్లో అవకాశం కల్పించాలని ఆ సంఘం నేతలు డిమాండు చేశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తిలో మహాసంకల్ప ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ అధ్యక్షులు వై వి రమణయ్య మాట్లాడుతూ... తమ కులస్తులను బీసీ-డి నుంచి బీసీ- ఏ గ్రూపులో చేర్చాలని ఆయన డిమాండు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం 20వేలకు పైగా ముదిరాజ్ జనాభా ఉన్నారన్నారు. ముదిరాజ్ లు రాజకీయంగా అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని... ఇకనైనా ముదిరాజ్ కు జనాభా ప్రాతిపదికన రావలసిన ప్రత్యక్ష, నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని ఆయన కోరారు. శ్రీకాళహస్తి, తిరుపతి పుణ్యక్షేత్రాల్లో ముదిరాజ్ కులస్తుల కోసం భవనం నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ఇక ముదిరాజులు తమ పిల్లలను ఉన్నత చదువులను చదివించాలని... వ్యాపార రంగంలో అత్యంత శిఖరాలను చేరుకోవాలన్నారు. ముదిరాజులు ఐక్యమత్యంగా ఉండి ఒకరినొకరు సహకరించుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. రానున్న రోజుల్లో ముదిరాజ్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇక ముదిరాజ్ యువత అధ్యక్షులు ఆకుల గురుమూర్తి మాట్లాడుతూ... ముదిరాజ్ యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని... ముఖ్యంగా విద్యారంగంలో నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. యువత చెడు అలవాటులకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కపిల్, కోశాధికారి గోవిందస్వామి, కోటేశ్వరరావు, ఆర్ సుబ్రహ్మణ్యం, కే ఈశ్వర్, అయ్యప్ప, పిల్లారి అమరావతి, నాగలక్ష్మి, ఆకుల సునీత, పద్మశ్రీ, లోకేష్, రాజా, సతీష్, నరేంద్ర, శీను, తిరుపాల్, బత్తినయ్య, చిన్న నాగరాజు, శ్రీను, మునిరాజా, పవన్, కోటి, వేణు, గురు, శేఖర్, దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు అరికట్టాలి ఆక్రమణలు తొలగించాలి : సర్పంచ్‌లు డిమాండ్

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని తడ శ్రీకాళహస్తి రోడ్డుకు ఇరువైపుల గురైన ఆక్రమణలు తొలగించాలి ప్రమాదాలు నివారించాలని సోమవారం వైఎస్ఆర్సిపి మండల పార్టీ కన్వీనర్, నీర్పాకోట గ్రామ సర్పంచ్ ఆరణి విద్యానాథ్ రెడ్డి , బి ఎన్ కండ్రిగ గ్రామ పంచాయతీ సర్పంచ్ బి వెంకటమ్మ ఉపసర్పంచ్ కె ఎం రాజా లు కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీర్పాకోట గ్రామ చెరువు నుండి కాళంగి కుడికాలు వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణకు గురై ఉన్నాయి, బి.ఎన్. కండ్రిగ కాళంగి కుడికాలవ సరిహద్దు నుండి ప్రధాన రహదారి యందు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణకు గురై మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రోడ్డుకి ఇరువైపులా ద్విచక్ర వాహనాలు, విచ్చలవిడిగా పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారి కూడలి యందు ఆదివారం సాయంత్రం కారు బస్సు ఢీకొన్న సంఘటన చోటు చేసుకున్నది. సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్లే విద్యార్థికి స్కూటర్ ఢీకొనడంతో బస్సు కింద పడిపోయాడు. దీంతో పెద్ద ప్రమాదం నుండి విద్యార్థి బయటపడ్డాడు, దుకాణాలు ఎదురుగా విచ్చలవిడి ఆక్రమణతో ప్రమాదాలు అధిక సంఖ్యలో చోటుచేసుకుంటున్నాయి. ఆదివారం ఉదయం వేళలో మాంస ప్రియులు ఎక్కువ సంఖ్యలో వ్యాపారాల నిమిత్తం వాహనాలను రోడ్డు పక్కనే నిలిపివేయడంతో రాకపోకలు కొనసాగిస్తున్న భారీ వాహనదారులు,వాహన చోదకులు, తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రధాన వీధిలో ఇరువైపులా ఆక్రములకు గురికావడంతో బ్యాంకులకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు. పట్టించుకోవాల్సిన రెవిన్యూ అధికారులు, చొరవచూపాల్సిన పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆక్రమణలు వలన నిండు ప్రాణాలు బలవుతున్నారని వారు వాపోయారు. పట్టించుకోవాల్సిన అధికారులు స్పందించకపోతే మరెన్నో ప్రాణాలు కోల్పోతారని వారు డిమాండ్ చేశారు.

గెలిపించండి.. దేవాలయాలను అభివృద్ధి చేస్తా :శివశంకర్

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్ ప్రత్యేక అభిషేక కార్యక్రమం లో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలును భక్తులకు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క దేవాలయాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు, అధికార ప్రతిపక్షాల లాగా 10% 15% లంచం తీసుకోకుండా పలమనేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఒక వాచ్మెన్ లాగా పని చేస్తా అన్నారు. ఒక వైపు అధికార పక్షం అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములు కబ్జా,ఇసుక మాఫియా లు ఎక్కువై పోయాయని వాపోయారు.ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా పలమనేరు నియోజక వర్గం ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నీ ఆదరించి మీ రైతు బిడ్డ నల్లగుట్టపల్లి శివశంకర్ ను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

కిష్టయ్య మృతదేహానికి నివాళులర్పించిన కురుగొండ

విశాలాంధ్ర-వెంకటగిరి: 22వ వార్డు, వెలమపాలెం నందు తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ నాయకులు ముసలి కిష్టయ్య గారు స్వర్గస్తులైనందున అతని పార్థీవదేహానికి పూల మాల వేసి నివాళీలు అర్పిస్తున్న నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణవీరితో పాటు నివాళులు అర్పించిన వారిలో తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పులుకొల్లు రాజేశ్వరావు, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పునుగోటి విశ్వనాధం, నాయకులు కాపా శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పునుగోటి శివకుమార్, నాయి బ్రాహ్మణ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

డంపింగ్ యార్డ్‌లో అగ్నిప్రమాదం

నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం వల్లనే అగ్నిప్రమాదం
- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు విమర్శ

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించిన 47 వ డివిజన్లోని డంపింగ్ యార్డ్ లో సోమవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా డంపింగ్ యార్డ్ లో మంటలు వ్యాపించడంతో స్థానికులు హడకపోయారు. పలుమార్లు ఈ డంపింగ్ యార్డ్ లో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్న వీటి నివారణ కోసం నగరపాలక సంస్థ అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదని స్థానికులు ఆరోపించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. చ కాలిపోతున్న విషయాన్ని తెలుసుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు, నగర కార్యదర్శి వి. సి. గోపీనాథ్ ,పార్టీ సీనియర్ నాయకులు కే .మణి పార్టీ సభ్యులు జయశంకర్ ,ప్రకాష్ లు పర్యటించి కాలుతున్న డంపింగ్ యార్డ్ దృశ్యాన్ని ప్రజల ఇబ్బందులను తెలుసుకొన్నారు . ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ చిత్తూర్ నగరంలోని చిత్తూరు నగర పాలక సంస్థకు సంబంధించిన డంపింగ్ యార్డ్ లో 50 డివిజన్లకు సంబంధించిన వివిధ రకాల చెత్తాచెదారాన్ని టన్నుల కొద్ది డంపింగ్ యార్డ్ లో వాహనాల ద్వారా చేరవేస్తున్నారు. డంపింగ్ యార్డ్ ను మార్పు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలు, కాలనీవాసులు పోరాటాలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం చాలా అన్యాయం అన్నారు వర్షాకాలంలో డంపింగ్ యార్డ్ లోని విష వాయువులు అన్ని నిరుపేదలైన కాలనీ వాసులకు సోకి అనారోగ్యమునకు గురి అవుతున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అధికారులే డంపింగ్ యార్డ్ కు నిప్పు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. గతంలో ఉన్నటువంటి అనేకమంది హెల్త్ ఆఫీసర్లు డంపింగ్ యార్డ్ గురించి నివేదికలు ఇచ్చినప్పటికీ కమిషనర్లు పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి ఉదాహరణ అన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రత్యేక ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఆధ్యాత్మిక సమైక్యత కోసం అన్నమయ్య కీర్తనలు : ఆచార్య సర్వోత్తమరావు

విశాలాంధ్ర - తిరుపతి : ఆనాటి రాజకీయ కాలమాన పరిస్థితుల కారణంగా ప్రజల్లో అడుగంటిన భక్తిభావాన్ని చైతన్య పరిచి ఆధ్యాత్మిక సమైక్యత సాధించేందుకు శ్రీవేంకటేశ్వ రస్వామివారిని కేంద్రంగా చేసుకుని అన్నమయ్య సంకీర్తనలు రచించి వ్యాప్తి చేశారని ఎస్వీ యూనివర్శిటి విశ్రాంత ఆచార్యులు సర్వోత్తమరావు పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచా ర్యుల 521వ వర్ధంతి ఉత్సవాలు తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య సర్వోత్తమరావు "అన్నమయ్య - ప్రభోదము " అనే అంశంపై ఉపన్యసించారుశ్రీ వేంకటేశ్వ రుని నామంతో విశేషాలు, ఉత్సవాలతో భక్తజనానికి వీనులవిందుగా అన్నమయ్య కీర్తనలు రచించినట్లు తెలిపారు. స్వామివారి రూపాన్ని కళ్లకు కట్టేలా అన్నమయ్య సాహిత్యం ఉంటుందన్నారు. అన్నమయ్య సంకీర్తనల్లో సాహిత్యంతో పాటు సంగీతానికి విశేష ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య భూమయ్య "అన్నమయ్య - ఆధ్యాత్మికత " అనే అంశంపై ఉపన్యసించారు యావత్ భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు ప్రత్యేకమైన స్థానం ఉందని, వారి సంకీర్తనల్లో నవవిధ భక్తి మార్గాలను తెలియజేశారన్నారు. ఈ కీర్తనల్లో వేదాలు, రామాయణ, మహాభారతాలు, ఉపనిషత్తులు, పురాణాల్లోని అంశాలను అన్నమయ్య స్పృశించారని తెలిపారు. అన్నమయ్య బ్రహ్మ స్వరూపమని, ఆయన అనుసరించింది బ్రహ్మమార్గమని తెలియజేశారు. శ్రీవారిపై భక్తి ద్వారా అన్నమయ్య సంపూర్ణ మానవజీవనాన్ని చవిచూశారని తెలిపారు. తిరుపతి చెందిన శ్రీ జిడి నాయుడు "అన్నమయ్య - అలమేలుమంగ శతకం" అనే అంశంపై ఉపన్యసించారు , అన్నమయ్య తన సంకీర్తనల్లో శృంగార, భక్తి, కవితా విశేషాలను గురించి వివరించారు. సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ రఘునాథ్ బృందం, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి విశాలాక్షి బృందం సంగీత సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. ఆకెళ్ల విభీషణ శర్మ, ఇతర అధికారులు, కళాకారులు, విశేష సంఖ్యలో పుర ప్రజలు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి రూ.1.01లక్షలు విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తొట్టంబేడు మండలం చిన్నకన్నలికి చెందిన కిలారి శ్రీనివాసులునాయుడు అనే భక్తుడు సోమవారం రూ. 1,01,116లు విరాళంగా అందజేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా కామ్రేడ్ ఓపి గుప్తాజి 103 జన్మదినం

విశాలాంధ్ర- తిరుపతి : కామ్రేడ్ ఓపి గుప్తా జి 103 జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కర్లపూడి గోవిందస్వామి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి జిల్లా పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూఎక్స్ జనరల్ సెక్రెటరీ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ మరియు పోస్టల్ సంబంధించిన ఆల్ ఇండియా ప్రధాన కార్య దర్శిగా ఉన్నప్పుడు ఎంప్లాయిస్‌కు బోనస్ ప్రమోషన్ ఉద్యోగుల మనుగడకు దోహదపడేటట్లుగా రెగ్యులర్ మజ్దూర్ కేడను సృష్టించి ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చే విధంగా సాధించిన ఘనత కామ్రేడ్ ఓం గుప్తకి చెందుతుందని వీరు మొట్టమొదటిగా రైల్వేలకు బోనస్ ఇస్తున్నారని తెలిసి టెలికం పోస్టల్ కూడా కార్మికులే కాబట్టి బోనస్ కచ్చితంగా చెల్లించాలని పట్టుపట్టి బోనస్ సాధించిన ఘనత కామ్రేడ్ ఓం ప్రకాష్ గుప్తాకి చెందుతుందని మరిన్ని అనేక సదుపాయములు ప్రస్తుతం పెన్షన్ సదుపాయం కలుగుతుందంటే కామ్రేడ్ ఓపి గుప్తా గారి చలువైనని చెప్పవచ్చును గోపి గుప్తా గారు మన ప్రధాన కార్యదర్శి కాకమునుపు కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీగా పనిచేసి మన పిఎన్టి ఉద్యోగులకు జనరల్ సెక్రటరీగా వచ్చారు వీరిని కొనియాడాలంటే ఎంతో చెప్పవచ్చు ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఐ తిరుపతి ఎమ్మెల్యేగా పి మురళిని ఎన్నుకోవడం జరిగింది మే 13వ తేదీ జరుగుతున్న ఎలక్షన్లో బిఎస్ఎన్ఎల్ గానీ పోస్టల్ గాని ప్రతి ఉద్యోగి మరియు ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు ఆఫీసర్లు అందరూ కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓటును ముద్రించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరుకుంటూ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమమునకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పెల్లి కం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుర్రప్ప అధ్యక్షతన జరిగినది మరియు జిల్లా కార్యదర్శి ఎస్ ధనంజయులు మాట్లాడుతూ కామ్రేడ్ గుప్తా గారు సాధించిన కార్మికులకు మేలు చేసిన కొనియాడారు అదేవిధంగా ఇండియా కుటుంభలపరుస్తున్న సిపిఐ అభ్యర్థికి మన ఓట్లు కచ్చితంగా వేస్తామని వేయిపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ఉద్యోగ విరమణ కార్మికులు పెన్షనర్లు ఆఫీసర్లు 50 మందికి పైగా పాల్గొనడం జరిగినది వీరికి ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుచున్నామని జిల్లా ఉపాధ్యక్షులు కర్లపూడి గోవిందస్వామి పేర్కొనడం జరిగింది.

శ్రీసిటీని సందర్శించిన ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈఓ

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈఓ ఆదర్శ్ రాజేంద్రన్ సోమవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శ్రీసిటీ పారిశ్రామిక అనుకూల వాతావరణం, మౌలిక వసతులను ప్రశంసించినఆదర్శ్ రాజేంద్రన్, దేశంలోని ఇతర పారిశ్రామికవాడలకుఇది ఒక ఉత్తమ మోడల్‌గా నిలుస్తుందని చెప్పారు. శ్రీసిటీ అధికారులతోచర్చల్లోపాల్గొన్న ఆయన, ఇక్కడ ఇంజినీరింగ్, ఏసీ తయారీ,ఇతర రంగాలకు చెందిన 40 దాకా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో కొన్ని భారీ పరిశ్రమలకుఅనుబంధ,సరఫరాగొలుసు కంపెనీలుగా వున్నాయని గ్రహించారు. శ్రీసిటీ, పరిసర ప్రాంతాలలోని భారీ పరిశ్రమలకు సేవలందించే విధంగా మరిన్ని చిన్న, మధ్యతరహా అనుబంధ కంపెనీలునెలకొల్పేలాఈ ప్రాంతంలో ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రతిపాదించారు. అలాగే శ్రీసిటీలోని రెడీ బిల్ట్ ఫ్యాక్టరీలు, లీజు విధానాల గురించిన వివరాలు తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ఆదర్శ్ రాజేంద్రన్ శ్రీసిటీ సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను, పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. మాండెలెజ్, ఎంఎస్ఆర్ గార్మెంట్స్,అడెలా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆదర్శ్ రాజేంద్రన్ కు ఇది మొట్టమొదటి శ్రీసిటీ పర్యటన. ఈ పర్యటనలో పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు రామమూర్తి కూడా పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు...

అధికారంలోకి రాగానే ఉపాధితో యువతకు పెద్దపీట
- మాజీ మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - వి.కోట: తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి అవకాశాలు కల్పించి యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పెద్ద పీట వేయనునకనట్లు మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పి. యం. ఆర్ కళ్యాణ మండపం ఆవరణలో మండలంలోని తెలుగు యువతతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి ర్యులు ఎన్.. అమర్నాథ్ రెడ్డి తో పాటు చిత్తూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు అధ్యక్షత వహించగా ఇదే కార్యక్రమంలో జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులతో పాటు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందన్నారు. జాబ్ క్యాలండర్ విడుదల చేయలేని అసమర్ధ ప్రభుత్వం అని అన్నారు. తాను 22 నెలల పాటు మంత్రి గా పనిచేశానని ఆ సమయంలో నాలుగు రోడ్ల వద్ద పరిశ్రమలు ఏర్పాటు చేశామన్నారు. వి. కోట మండలంలో సైతం ఒక గార్మెంట్స్ ఫ్యాక్టరీ తెస్తే ధనాన్ని ప్రస్తుత ప్రభుత్వం మూసివేసిందన్నారు. స్థానిక మైనార్టీ ముస్లిం ల కోసం రెసిడెన్షియల్ పాఠశాలను తెచ్చి స్థలం చూపించి నిధులు కూడా ఏర్పాటు కు దారి చూపినా ప్రస్తుత ప్రభుత్వం దానిని పూర్తి చేయలేక పోయిందన్నారు. ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు మాట్లాడుతూ చదువుకున్న వ్యక్తులు చట్టసభలకు వెళితేనే ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అన్ని రకాలుగా ఉపయోగకరంగా ఉండటంతో పాటు యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, సీనియర్ నాయకులు రాంబాబు ,చౌడప్ప ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, తెలుగు యువత అధ్యక్షు లు ధీరజ్,నాయకులు మురుగేష్, లక్ష్మణ్, త్యాగరాజ్, కోదండ, వెంకీ, అయాజ్,రూహుల్లా, ముకుంద నాయుడు, నారాయణ స్వామి, సతీష్, అమర, మురళీ, లతోపాటు భాజపా నాయకులు మైందల రామచంద్రుడు, కొంగాటం విజయ్, బిజేవైయం శివ, జనసేన నాయకులు దిలీప్, చైతు, బాబు, శివ, లతోపాటు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీలో పలువురి హచేరిక... సోమవారం నిర్వహించిన తెలుగు యువత ఆత్మీయ సమావేశం లో ఇతర పార్టీలకు చెందిన పలువురు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం కండువా వేసుకున్నారు. పార్టీలో చేరిన వారిలో గోనమాకులపల్లి పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ జగదీష్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టి, వెంకటప్ప గౌడు, నాగరాజు,, శివకుమార్, ప్రసాద్,గణేష్, అశోక్,సూర్యప్రకాష్, హరికృష్ణ మంజునాథ్, గజేంద్ర,శ్రీరాములు, శ్రీనివాసులు, పురుషోత్తం, సంతోష్,వెంకటేష్, మురుగేష్, వేలు,బోయకొండ,భరత్, ఆనంద్,మనీ,కృష్ణప్ప,పవన్ బీ.శ్రీనివాసులు, బి. మోహన్ తదితరులున్నారు.